COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
AKulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: apcpim@gmail.com

విజయవాడ,
తేది : 25 జూలై, 2023.

**శ్రీయుత ధర్మాన ప్రసాదరావు గారికి,**
రెవెన్యూ శాఖామాత్యులు,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

> **ప్రచురణార్థం:** పోలవరం వరద ముంపు ప్రాంత గ్రామాల సమస్యలపై సిపిఐ(యం) ప్రతినిధి బృందం ఈ రోజు రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ ధర్మాన ప్రసాదరావును కలిసి వినతిపత్రం ఇచ్చింది. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కా॥ మంతెన సీతారాం, పిడిఎఫ్ ఎమ్మెల్సీ శ్రీ కె.ఎస్.లక్ష్మణరావులు ఉన్నారు. లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.జయరాం,** ఆఫీసు కార్యదర్శి

**విషయం : అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లోని పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపుకు గురయ్యే వరద ప్రాంత మండలాల ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ..**

**అర్యా!**

గత సంవత్సరం జూలై11న వచ్చిన గోదావరి వరద వల్ల రెండు జిల్లాలకు చెందిన కూనవరం, వరరామచంద్రాపురం, దేవీపట్నం, ఎటపాక, చింతూరు, కుక్కునూరు, వేలేరు పాడు, పోలవరం మండలాల్లోని 193 గ్రామాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. 100 రోజులపాటు ఈ గ్రామాలు వరద నీటిలో ఉన్నాయి. ఇది గోదావరి చరిత్రలో అతి పెద్ద వరద. పోలవరం వద్ద కాఫర్ డ్యాం నిర్మాణం వల్ల నీరు వెనక్కి తన్ని జల ప్రళయం సంభవించింది. ఈ మండలాల్లోని ఊళ్ళకు ఊళ్ళు నేలమట్టం అయిపోయాయి. వేలాది కుటుంబాలు కొండలు, గుట్టలు ఎక్కి వారాల తరబడి అక్కడే నానా అగచాట్లు పడ్డారు. 2 నెలల అనంతరమే గ్రామాలకి చేరుకున్నారు. సర్వం కోల్పోయిన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 2 వేల రూపాయల సహాయం మాత్రమే చేసింది. సర్వే చేయలేదు. నష్టపరిహాం ఇవ్వలేదు.

ప్రభుత్వం చెబుతున్న కాంటూరు లెక్కలు తప్పుల తడకలుగా ఉన్నాయి. ఈ మండలాల్లోని నిర్వాసిత కాలనీలు కూడా వరద నీట మునిగాయి. కాంటూరు లెక్కలు పేరుతో పునరావాసాన్ని 3 దశలుగా నిర్ణయించారు. దీని వల్ల నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు న్యాయం జరగడం లేదు. 1 లక్ష 6 వేల కుటుంబాలు నిర్వాసిత కుటుంబాలని లోక్‌సభలో ప్రకటించారు. ఇంతవరకు 10 శాతం పునరావాసం కూడా పూర్తి కాలేదు. నష్టపరిహారం, పునరావాసం (ఆర్&ఆర్) జరగకపోవడం వల్లే వేలాది కుటుంబాలు ప్రతి సంవత్సరం వరద వల్ల తీవ్ర కడగండ్లు అనుభవిస్తున్నారు.

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి సిపిఎం రాష్ట్ర కమిటీ జూన్ 20న పెద్దఎత్తున పాదయాత్ర చేపట్టింది.రెండు జిల్లాల్లోని 10 మండలాల్లోని 300 ముంపు గ్రామాలు, నిర్వాసిత కాలనీల మీదుగా ఈ యాత్ర జరిగింది. వేలాదిగా ప్రజలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు జూలై 4న విజయవాడలో మహాధర్నా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విజయవాడలో, రాజమండ్రిలో సిపిఎం ప్రతినిధి బృందంతో చర్చలు జరిపింది.

ఈ సమావేశాల్లో నిర్వాసితుల కాలనీల సమస్యలు, గ్రామాల సర్వేలపై చర్చ జరిగింది. పరిష్కారానికి అధికారులు హామీ ఇచ్చారు. గత వారం రోజులుగా ఈ మండలాలు గోదావరి, శబరి నదుల వరద వల్ల జల దిగ్బంధనంలో ఉన్నాయి. వరద ముంపు సమస్యపై సత్వరం చర్చ జరగాల్సి ఉంది. మీరు చొరవ తీసుకొని వరద సమస్యలకు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం.

**కోర్కెలు :**

**(1)** గోదావరి వరద ముందస్తు చర్యలు సత్వరం తీసుకోవాలి.

**(2)** వరద బాధితులకు నిత్యావసర సరుకులు వెంటనే అందించాలి.

**(3)** వరద గ్రామాల నుండి బాధితులను తరలించేందుకు వాహనాలు ఏర్పాటు చేయాలి. పడవలు, లాంచీలు సిద్ధం చేయాలి.

**(4)** వరద బాధిత గ్రామాల ప్రజలు తాత్కాలిక గుడారాలు నిర్మించుకోవడానికి టార్పాలిన్లు ప్రతి కుటుంబానికి ఇవ్వాలి.

**(5)** ప్రత్యామ్నాయ రహదారులను పునరుద్ధరించాలి. రోడ్లను మరమ్మత్తు చేయాలి.

**(6)** పాఠశాలలు మూత పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి.

**(7)** చింతూరులో ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసరును సత్వరం నియమించాలి.

**(8)** మొత్తం నిర్వాసితులకు సమగ్రంగా పరిహారం, పునరావాసం కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయాలి.

**(9)** **1986, 2022** నాటి వరద ముంపు ఆధారంగా ముంపు గ్రామాల రీసర్వే చేయాలి.

**(10)** నిర్వాసితులకు పునరావాసం, పరిహారం పూర్తిగా ఇచ్చే వరకు గ్రామాలు ఖాళీ చేయించరాదు.

అభివందనములతో...

| | | |
|---|---|---|
| సం/- | సం/- | |
| **(మంతెన సీతారాం)** | **(కె.ఎస్.లక్ష్మణరావు)** | **(వి.శ్రీనివాసరావు)** |
| రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు | శాసన మండలి సభ్యులు | రాష్ట్ర కార్యదర్శి |